ఆకలితో అలమటించిన విద్యార్థులు

- అధ్వానంగామధ్యాహ్న భోజనం
- నాసిరకంగా అన్నం, నీళ్ల సాంబర్
- నీళ్లతో సరిపెట్టుకున్న వైనం



నాసిరకంగా సాంబర్



ఆకలితోతరగతిలో కూర్చున్న విద్యార్థులు



ముక్కిపోయిన బియ్యం

మక్తల్: మధ్యాహ్న భోజనం అధ్వానంగా ఉండడంతో విద్యార్థులు ఆకలితో అలమటించిన ఘటన మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చోటుచేసుకుంది. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు దాదాపు 636 విద్యార్థులు చదువుతున్నారు. బుధవారం 408 మంది హాజరయ్యారు. సంఖ్యను బట్టి ఉపాధ్యాయులు బియ్యం అందజేశారు. కాగా మధ్యాహ్నం విద్యార్థులు భోజనం పెట్టించుకోగా నాసిరకంగా ఉండడంతో తినలేక పారవేశారు. గమనించిన ఉపాధ్యాయులు విషయం తెలుసుకున్నారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం దత్తురావు ఏజెన్సీవారిని ప్రశ్నించగా బియ్యం బాగోలేదని వారు తాపీగా సమాధానం ఇచ్చారు. దీంతో ఏంచేయాలో ఉపాధ్యాయులకు అర్థం కాలేదు. వండిన అన్నంను పందుల యాజమానులను పిలిపించి అందజేశారు. ఈ క్రమంలో పట్టణానికి చెందిన విద్యార్థులు తినడం కోసం ఇంటిబాట పట్టారు. ఇతర గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు ఆకలితో అలమటిస్తూ తరగతి గదులలో కూర్చున్నారు. కాగా విషయం బయటకు చెప్పొద్దని కొందరు ఉపాధ్యాయులు బయపెట్టినట్లు విద్యార్థులు ఆరోపించారు. మధ్యాహ్నం 3 గంటలకు మళ్లీ అదేబియ్యంతో అన్నం వండించారని, నీళ్ల సాంబర్ పోశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు విద్యార్థులు నీళ్లతో సరిపెట్టుకున్నారు. విషయంపై ఇన్‌చార్జ్ ఎచ్‌ఎంను దత్తురావును వివరణ కోరగా బియ్యం బాగా లేవని అన్నారు. మళ్లీ మంచి బియ్యంతో అన్నం వండించి విద్యార్థులకు పెట్టామని పేర్కొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులకు అల్పాహారం



మద్దూరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మద్దూరు బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించారు. సాయంత్రం వేళలో స్టడీ అవర్‌లో వీటిని ఎస్‌ఎంసీ చైర్మన్ నర్సిములు, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, సూర్యప్రకాష్, వెంకట్‌రాంరెడ్డిలు అందజేశారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా వారిని పంపించాలని సూచించారు.

సన్మానం



ఊట్కూరు: మండలంలోని పులిమామిడి గ్రామ మత్స్యసహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన జీ కృష్ణకు బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య తదితరులు మక్తల్‌లో జరిగిన సమావేశంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పావని, జిల్లా గీతా సంఘం కన్వీనర్ విజయన్‌గౌడ్, నాయకులు కల్లూరి నాగప్ప, సాయికుమార్, బి నర్సింహులు, మహావీర్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌గా రమేష్



కృష్ణా: మండల నూతన తహసీల్దార్‌గా వైపీ రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది అభినందించారు. ఇదివరకు డీటీ సురేష్ ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా కొనసాగారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



దామరగిద్ద: మండల కేంద్రమైన దామరగిద్దలో ఈజీఎస్ నిధులతో మంజూరు చేసిన సీసీ రోడ్డు పనులను బుధవారం సర్పంచ్ ఆశమ్మ, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, ఎంపీపీ నర్సప్పలు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు భీమయ్యగౌడ్, విండో అధ్యక్షుడు ఈదప్ప, బీఆర్ఎస్ నాయకులు అశోక్, కన్నిరెడ్డి, వేణుగోపాల్, బస్వంత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

దేవరకద్ర: ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోయిల్‌సాగర్ చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గూడె శాంతయ్య ఇటీవల మృతి చెందగా బుధవారం ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పార్టీ తరపున రూ.2 లక్షల చెక్కును అందజేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న శాంతయ్యకు బీమా ద్వారా వచ్చిన చెక్కును భార్యకు అందజేశామని, వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో జట్టి నర్సింహారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్, భాస్కర్‌రెడ్డి, బాల్‌రాజు, శంకర్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు కరాటే అవసరం

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ ఉన్నత పాఠశాల (బాలికలు) మార్కెట్ రోడ్డు లో బుధవారం విద్యార్థులకు కరాటే శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఊర్మిళ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెరగడంతోపాటు ఆత్మరక్షణ, మానసిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు కరాటే నేర్చుకొని జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలని కోరారు. శ్రీహనుమాన్ కరాటే, యోగా అసోసియేషన్ ఫౌండర్ వెంకటేష్ శిక్షణ ఇచ్చారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

ఆత్మకూర్: ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రొఫెసర్ వినయబాబుకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడు వీరన్న అన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. బుధవారం ఆత్మకూర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద భోజన విరామంలో వినయబాబుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, మద్దిలేటి, రాజేశ్వరి, ఆదాం, అక్తర్‌పాషా, ఆసియబేగం, చంద్రకళ, సుశీల, శ్యాంప్రసాద్, స్వరూప, స్వప్న ఉన్నారు.

'కంటివెలుగు' అద్దాల పంపిణీ

మాగనూర్: కంటి వెలుగు కార్యక్రమం మండలంలో కొనసాగుతోంది. వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమైన వారికి మందులు అందజేస్తున్నారు. కాగా అందులో ఎక్కువ చూపు లోపం ఉన్నవారికి కళ్లద్దాలు ఇస్తామని నోట్ చేసుకుని పంపించారు. ఆర్డర్ మేరకు సంబంధించిన అద్దాలు రావడంతో బుధవారం స్థానిక సబ్ సెంటర్‌లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంటీ రవి, ఏఎన్‌ఎం సుధా, ఆశ కార్యకర్తలు రేణుక, సరిత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనానికి భూమి పూజ

మద్దూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో నూతన పంచాయతీ భవనానికి బుధవారం గ్రామ సర్పంచ్ గోపాల్, ఎంపీటీసీ ఏకే రాజు భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకారంతో రూ.20 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టుతున్నట్లు ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసు, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



వినతి పత్రం అందజేస్తున్న భాషోపాధ్యాయులు

మద్దూరు: భాషోపాధ్యాయుల ప్రమోషన్లు, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ నెల 1 నుంచి 9, 10వ తరగతుల బోధనకు భాషోపాధ్యాయులు సహాయ నిరాకరణ చేపట్టిన విషయం తెలిసిందే. ఇకనైనా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. వీరికి మద్దతుగా మిగతా ఉపాధ్యాయులు కూడా నల్లాబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

మక్తల్: తెలుగు పండితుల పోస్టులను ఉన్నతీకరించాలని కోరుతూ బుధవారం జక్లేర్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీ ప్రకారం పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ నేపథ్యంలోనే తరగతులు బోధంచకుండా సహాయ నిరాకరణ చేపట్టామన్నారు. తమను చిన్న చూపు చూడడం సరికాదన్నారు. ఇప్పటికైనా స్పందించాలన్నారు. జీహెచ్‌ఎం ప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం'

కోస్గి: తెలంగాణ తెలుగుదేశం పార్టీకి రాష్ట్రంలో పూర్వ వైభవం వస్తోందని ఆ పార్టీ జిల్లా నాయకుడు మెట్టుకాడి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి డీకే రాములు అన్నారు. ఈ మేరకు బుధవారం కోస్గిలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పార్టీగా పేరుగాంచిన టీడీపీకి నేటికి తెలంగాణలో 32 లక్షల సభ్యత్వాలున్నాయన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించామన్నారు. నేటికి టీడీపీలో చేరడానికి ఎందరో ఇతర పార్టీల నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇందులో పార్టీ పట్టణ అధ్యక్షుడు కుమ్మరి అంజిలయ్య, నాయకులు వెంకట్‌ప్రసాద్, అచ్చుతారెడ్డి, అంబదాస్, మోహన్‌జీ, అమృత్‌రెడ్డి, యూసుఫ్, రవి, మల్లేష్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా బీరప్ప ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్: మండలంలోని రుద్రసముద్రంలో బీరప్ప ఉత్సవాలు బుధవారం కనులపండువగా సాగాయి. వేడుకలలో పాల్గొన్న భక్తులు భక్తిశ్రద్ధలతో బండారు చల్లుకున్నారు. బండారు శరీరంపై చల్లుకుంటే తమకు సుఖసంతోషాలు కలుగుతాయని వారి నమ్మకం. ఐదేళ్లకు ఒకసారి జరిగే వేడుకలకు కర్ణాటక, మహారాష్ట్ర, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. నిర్వాహకులు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. మక్తల్ సీఐ సీతయ్య, ఎస్ఐ పర్వతాలు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్త్ నిర్వహించారు.

మక్తల్: అంతర్జాతీయ కరాటే చాంపియన్‌లో మక్తల్ విద్యార్థులు అక్షర, సాయిప్రియ, సానియాలు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి బుధవారం వారిని శాలువతో సన్మానించారు. కరాటే వ్యవస్థాపకుడు సాలబిన్‌ఉమర్, కరాటే మాస్టర్లు అంబ్రేస్, అంజన్ ప్రసాద్, సలీం, విజయ్‌కృష్ణ, అర్బత్, మోసి, ఫాహిమోద్దిన్, శేకర్‌రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి



మాట్లాడుతున్న ఎస్ఐ రాములు

ఊట్కూరు: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఎస్ఐ రాములు అన్నారు. బుధవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభిచారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రత అలవడుతాయని తెలిపారు. సర్పంచ్ సావిత్రమ్మ, పంచాయితీ కార్యదర్శి మంజూల, బీఆర్ఎస్ మండల కార్యదర్శి వెంకటేశ్‌గౌడ్, నాయకులు అన్విరెడ్డి, రామలింగంగౌడ్, శివప్ప గౌడ్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి



మరికల్: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని బుధవారం మరికల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూద్యాగానితాండ నుంచి మరికల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, జయరాం, సంతునాయక్, వాల్యానాయక్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉత్సవాలు



హోమం నిర్వహిస్తున్న భక్తులు

కోస్గి: పట్టణంలోని మున్నూర్ వీధిలో నిర్వహిస్తున్న శ్రీ నాభి శిలా(బొడ్రాయి) విగ్రహప్రతిష్ఠ కార్యక్రమ వేడుకలు రెండోరోజు కొనసాగాయి. తిమ్మన బావి శివాంజనేయ స్వామి ఆలయ శివభక్తుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపారాధన, సర్వతోభద్ర మంటపారాధన, లక్ష్మీ గణపతి హవనం, దేవి హోమం, విగ్రహాభిషేకం చేశారు. అనంతరం విగ్రహానికి ప్రతి ఇంటి నుంచి తెచ్చిన ధాన్యంతో విగ్రహాన్ని పూర్తిగా కప్పి ఉంచి ధాన్యాదివాసం నిర్వహించారు. అనంతరం మంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మ్యాకల శిరీష, వైస్ చైర్ పర్సన్ కోడిగంటి అన్నపూర్ణ దంపతులు హోమంలో పాల్గొన్నారు. ఈ ప్రతిష్ఠ మహోత్సవం వైదిక తపోనిధి రుద్రాక్షల మఠం అమరలింగ స్వామి ఆధ్వర్యంలో వైదిక రత్న వీరేశలింగం, పరమేష్ శాస్త్రీ, మఠం శివ కుమార్, మఠం వినయ్ కుమార్ సమక్షంలో శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

కోస్గి: పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా తేజస్విని, డీఈఓగా మల్కప్ప, ఎంఈఓగా రామేశ్వరి, హెచ్‌ఎంగా ఐశ్వర్యతోపాటు 55 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. బోధనలో ప్రతిభ కనబర్చిన వారికి పాఠశాల తరుపున బహుమతులు అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం నారాయణతోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సేవాలాల్ భవనానికి భూమి కేటాయించాలి

మద్దూరు: మండలంలో గిరిజన తండాలు ఎక్కువగా ఉన్నందున సేవాలాల్ మహారాజ్ భవనం, మందిరం కోసం స్థలాన్ని కేటాయించాలని గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఇన్‌చార్జ్ సంతోష్, గిరిజన నాయకులు రాంసింగ్, తుల్జానాయక్, రెవ్యానాయక్‌లు అన్నారు. ఈ మేరకు ఇన్‌చార్జ్ తహసీల్దార్ సిరాజ్‌కు వినతి పత్రం అందజేశారు. గతంలో ఎకరా భూమి కేటాయిస్తామని తెలిపి రెండేళ్ల గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి స్థలాన్ని అందజేయాలని కోరారు.



'రాష్ట్రం ఏర్పాటయ్యాక సమస్యలు పెరిగాయి'



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కోస్గి: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ బలపర్చిన అభ్యర్థి ఏవీఎస్ రెడ్డిని గెలిపించాలని రాష్ట్ర నాయకులు నర్సప్ప సూచించారు. ఈ మేరకు బుధవారం నూతన మండల కేంద్రం గుండుమాల్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. తపస్ అభ్యర్థికి ఓటేస్తే ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తారన్నారు.

మరికల్: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఉపాధ్యాయుల సమస్యలు రెట్టింపు అయ్యాయని తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కన్మనూర్ ఉన్నత పాఠశాల్లో బుధవారం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్సీలు వారికి చేసేంది ఏమి లేదన్నారు. సమస్యలపై పోరాడే తత్వం ఉన్న తపస్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీయస్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. నరసింహ, రామ్‌చరణ్, బసంత్‌రెడ్డి, పాల్గొన్నారు.

ధన్వాడ: ఏవీఎస్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తపస్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ కోరారు. మండల అధ్యక్షులు సరేష్ ఆధ్వర్యంలో బుధవారం ధన్వాడలో ప్రచారం నిర్వహించారు. జిల్లా సహ కోశాధికారి కన్నప్ప, మండల నాయకులు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

మద్దూరు: ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉపాధ్యాయ సంఘాలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. బుధవార తపస్ అధ్యక్షకార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నర్సింహులు ఏవీఎస్ రెడ్డిని మొదటి గెలిపించాలని కోరగా, టీఎస్ యూటీఎఫ్ బలపర్చిన అభ్యర్థి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రఘుపాల్ మండలంలోని పెదిరిపాడ్ కేజీబీవీ, ఉన్నత పాఠశాల, నారాయణపేట మండలంలోని కంసాన్‌పల్లి, బొమ్మన్ పాడ్ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయ సమస్యలపై ప్రశ్నించే వారికి పట్టం కట్టాలని పేర్కొన్నారు.

గది ఒకటి .. కేంద్రాలు నాలుగు

- పులిమామిడిలో అంగన్‌వాడీల పరిస్థితి ఇది
- మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం
- 75 మంది చిన్నారులకు వరండాయే గతి
- పట్టించుకోని అధికారులు



సామగ్రికి పరిమితమైన గది



వరండా మెట్లపై కూర్చుని తింటున్న చిన్నారులు

ఊట్కూర్: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం, చిన్నారులకు విద్యాబోధన తదితరాలు అందించాలన్న లక్ష్యాన్ని కొందరు అధికారుల నిర్లక్ష్యం నీరుగారుస్తోంది. మండలంలోని పులిమామిడిలో పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఇక్కడ మొత్తం 7 అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయి. గతంలో ఈ కేంద్రాలు ఆయా వార్డులలో అద్దెభవనాల్లో కొనసాగుతుండేవి. కాగా 5 ఏళ్ల క్రితం పాఠశాల పరిసర ప్రాంతాలలో ఉన్న కేంద్రాలను, అక్కడి అదనపు గదులలోకి మార్చారు. ప్రస్తుతం 2వ కేంద్రం అంగన్‌వాడీ భవనంలో, 6, 7 కేంద్రాలు కోట వీధీ ప్రాంతంలో అద్దెభవనంలో కొనసాగుతున్నాయి. కాగా మిగిలిన 1, 2, 4, 5 కేంద్రాలు పాఠశాలలో ఒకే ఒక్క అదనపు గదిలో నిర్వహిస్తుండడం విస్మయానికి గురిచేస్తోంది. పైపెచ్చు ఆ ఒక్క గదిలో నాలుగు కేంద్రాలకు వచ్చే గుడ్లు, వంటసామగ్రి, ఇతర సరుకులను నిల్వచేసి అక్కడికి వస్తున్న 75 మంది చిన్నారులను వరండాలో కూర్చోబెడుతున్నారు. అక్కడే ఆటలు ఆడించడం, విద్యాబోధన చేయడం చేస్తున్నారు. దీంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణులకు, బాలింతలకు రోజు మధ్యాహ్నం పౌష్టికాహారం కేంద్రాలలో అందించాల్సి ఉండగా వారి కుటుంబ సభ్యుల ద్వారా ఇళ్లకు పంపిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. అందులో అవకతవకలు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. కాగా సరుకులకు ప్రాధాన్యం ఇచ్చి చిన్నారులను బయట వరండా కూర్చోబెట్టడం ఏంటని వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. తద్వారా వారికి సరైన బోధన అందడం లేదని వాపోతున్నారు. అదేవిధంగా కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. వరండాలో చిన్నారులు కూర్చోడానికి సరియైన స్థలం లేదని, ప్రతి నెల బాలింతలు, గర్భిణులకు దూరాభారం పెరిగిందని, సమావేశాలు నిర్వహించేందుకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలను తాత్కాలికంగా అద్దె భవనాలలోని మార్చాలని సమస్యలు తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయమై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గీతను వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారులకు, స్థానిక సర్పంచ్‌కు తెలిపామన్నారు. కంటైనర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారని అన్నారు.

19న చెస్ టోర్నీ

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రానికి సమీపంలోని జాలి హిల్స్‌లో 19వ తేదీన రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు రామలింగం, పవన్‌కుమార్, ఆనంద్‌బాబు బుధవారం ప్రకటనలో తెలిపారు. అండర్-7, 9, 11, 13, 15 విభాగాలతోపా టు ఓపెన్ విభాగంలో టోర్నీ ఉంటుందని పేర్కొన్నా రు. ఆయా విభాగాల్లో ప్రతిభ క నబరిచిన ఐదుగురు బాలురు, ఐదుగురు బాలికలకు ట్రో ఫీలు అందజేస్తామని తెలిపారు.